# సెలవు ఇప్పించేవారి!

_ఖండవిల్లి సాంబశివరావు

"రామ్మూర్తి పాపం! మంచివాడే" అంటాడు మానేజరు హయగ్రీవాచారి.

"రామ్మూర్తి పరమ దుర్మార్గపు ముండా కొడుకు" అంటాడు గుమాస్తా టార్జాన్.

"రామ్మూర్తి సహృదయుడు, స్నేహశీలి" అంటారు ఆఫీసు వా ళ్ళందరూ.

'రామ్మూర్తి లేకపోతే ఆఫీసులో పని చేయడం యమ కష్టం' అనుకుంటారు ఆఫీసులోని జంట గులాబీలయిన మీనా, అనూరాధ.

ఇలా అనుకుంటూ ఉండగా రామ్మూర్తి సెలవు పెట్టాడని తెలిసింది అనూరాధకు. ఆమె గుండె గుభేలుమంది. రామ్మూర్తి దగ్గరికి సువాసనలు వెదజల్లుతూ పరుగున వెళ్ళి తన సీట్లో సైపు చేయువలసిన కాగితాలు ఒక గుట్ట ఉందని, అతను చెయ్యి వేస్తేనే కాని ఆ గుట్ట తరగదని, ఆ దొర ఎగురుతాడని గునుస్తూ అతణ్ణి తీసుకెళ్ళి అతని చేత ఆ గుట్టంతా టైపు చేయించేసి—"థాంక్స్ రామ్మూర్తీ! బతికించావు!" అని ఒక గజం నిట్టూర్పు వదిలింది.

అంతలో మీనా వన్నెల విసనక్రరలా వచ్చి మహా ఆయాసపడుతూ, "గురూజీ! మీరు సెలవులో వెడతారట! నా సీట్లోకూడా కాస్సేపు సరదాగా కూర్చుని, నాకుకూడా సాయం చేయరా?" అంటూ బుంగమూతి పెట్టుకుని రామ్మూర్తిని లాక్కువెళ్ళి లెడ్జరు పోస్టింగులు, దరిద్రపు గొట్టు గుణకారాలు, భాగహారాలు, కూడికలు పేజీ లకు పేజీలు చేయించేసుకుని, "హమ్మయ్య! ప్రాణం కుదుట పడింది, మహాప్రభో! ఈ వెధవ దిక్కుమాలిన సీటు నాకు అంటగట్టాడు ఈ కొత్త దొర. ఎప్పుడు విరగడవుతుందో కద ఈ శని!" అంటూ కొండంత బెంగ వ్యక్తం చేసింది. తను ఆఫీసులో ఉన్నంత కాలం ఏ విధమయిన బెంగ పడ నవసరం లేదని హుషారయిన నాలుగు మాటలు చెప్పి వెళ్ళిపోయాడు రామ్మూర్తి.

ఎమ్. ఎ. పాసయి, ఎమ్. ఎల్. ఎ. ఆశీర్వచన బలంతో అతి ప్రయాసపడి లోయర్ డివిజన్ గుమాస్తా గిరి సంపాదించి, డిస్పాచింగు సీట్లో కూరుకుపోయి, కవర్ల మీద అడ్రెసులు వ్రాయలేక, తూచలేక, బంకతో అతికించలేక చేతులు పడి పోతూ, నడ్డి పీక్కుపోతూ, మెదడు తిమ్మిరెక్కిపోతూ కొట్టుకుంటూన్న అవధాన్లు — "గురువుగారోయ్! నమస్కారం, నమస్కారం!" అని రామ్మూర్తిని ముళ్ళపొదలా ఉన్న తన సీటు దగ్గరికి ఆహ్వానించి, అతని చేత బలవంతం మీద సిగరెట్టు తాగింపించి, ఒక వంద కవర్లకు అడ్రెసులు వ్రాయించి, తూపించి, పోస్టేజి అతికింపించి, "గురువుగారూ! కవర్లు తూకం వేయుటం, అంటించటం జవాన్లు చేయువలసిన పని. అయినా, చచ్చినట్లు నేనే చేస్తున్నా. దేవుడులాంటి మీ చేతకూడా చేయించాను. ఏం చేయుటం, సార్? ఒక క్లాసు ఫోరు ఆఫీసరుకూడా నా మాట వినలేదు బాబోయ్! నాయనోయ్! ఎమ్. ఎ. చదివిన వెధవకు ఇదా ఉద్యోగం, సార్?! కర్మ!" అని నెత్తి కొట్టుకున్నాడు.

ఆ పక్కనే చుట్ట తాగుతూ, దగ్గుతూ సతమత మవుతూన్న దాసు ఉన్నాడు. పది సంవత్సరాలయి పని చేస్తున్నా, ఒక్క డ్రాఫ్టుకూడా సరిగా వ్రాయడం చేతకాలేదు అతనికి. కింగ్‌కాంగ్‌లా ఉన్న అతణ్ణి ఏమయినా అంటే గూళ్ళు విరిచేస్తాడన్న భయంతో కొత్త దొర అతని జోలికి మాత్రం వెళ్ళలేదు. దాసు రామ్మూర్తిని పిలిచి, కొరకరాని కొయ్యలుగా రెండేళ్ళ నుంచి ఉన్న నాలుగు అర్జెంటు రిఫరెన్సులకు జవాబులు వ్రాయించుకుని, "రామ్మూర్తీ! ఈ కొత్త దొర ఏందో హెవెన్‌లోంచి ఇప్పుడే దిగి వచ్చినట్లు మాట్లాడుతాడేం? నా సంగతి ఆడికి తెలియదు" అంటూ గుడ్లు బండిచక్రాల్లా చేశాడు.

నలుగురికి సాయం చేసి తన సీట్లో కూర్చున్నాడు రామ్మూర్తి. మనస్సు ఏమీ బాగాలేదు. దొర కోసం చూస్తున్నాడు. రెండు స్ట్రాంగ్ టీ తెప్పించుకుని

ఏం చేద్దాం, ఏం చేద్దాం. . .

ఏం చెయాలో తెలియదు. ఏం మానాలో తెలియదు.

పైన దేవుడు ఉన్నాడు. లోపల దొర ఉన్నాడు.

తోశాడు అతి మెల్లగా స్ప్రింగు తలుపుల్ని.

వెళ్ళాడు ఎంతో భయభక్తులతో లోపలికి.

రివాల్వింగు ఛెయిర్‌లో కూర్చున్న అచ్చన్న దొర గిర్‌గిర్ తిరిగి పోతున్నాడు.

ఏం చెప్మా! . . ఏం చెప్మా! . . .

మీది సీలింగు ఫానుకన్నా గిరగిరా తిరుగుతున్నారే!

నోట్లో సిగరెట్టు ఉంది. కళ్ళకు చలవ జోడు ఉంది. చేతి లో గ్లాసు ఉంది.

గిర్ గిర్ గిర్. ..

అద్భుతం! అద్భుతం ! ! అద్భుతం! ! !

అమ్మయ్యోయ్. . బాబయ్యోయ్.

తాగారు. పెట్టెడు సిగరెట్లు తగలేశాడు. అల్లీఖాను వచ్చి—"సాబ్ వచ్చాడు" అన్నాడు. అప్పుడే చిన్న వర్షం ప్రారంభించింది. దానికి గాలికూడా తోడయింది.

గోడ గడియారం నాలుగు సార్లు మూలిగింది.

చప్పున రామ్మూర్తి కుర్చీలోంచి లేచి దొరగారి దగ్గరికి బయలుదేరాడు.

గదికి ఉన్న స్ప్రింగు తలుపులు చలికి దగ్గరగా అతుక్కుపోయాయి.

అటూ, ఇటూ చూశాడు. [illegible] దొర ఉన్నట్టే ఉంది.

వెళదామా. . . మానుదామా?

వెళదామా. . . మానుదామా?

పోనీ, మానేద్దామా. . . ఎందుకయినా వెళదామా?

ఎందుకయినా మానేద్దామా. . . పోనీ, వెళదామా?

ఇలాంటప్పుడు వచ్చేవేం, పరమేశ్వరా!

ఏం చేయుడం? ఏం చేయుడం?

అనుకోకుండా రామ్మూర్తికి దగ్గు ఎగతన్నింది.

దొర ఆ శబ్దానికి రంగుల రాట్నం ఆపి ఎదురు గుండా ఉన్న రామ్మూర్తిని చూశాడు.

దొర కనుబొమలు పైకి అతి భయంకరంగా లేచాయి.

"ఏం?" అన్నాడు.

రామ్మూర్తి కాగితం అందించాడు.

దొర అందుకొని చదివి టేబిలు మీద పడే శాడు.

పక్కనున్న శవం ఫైలుకు కట్టిన ఎర్రగుడ్డ పీలిక విప్పి ఫైలు చూట్టం ప్రారంభించాడు చాలా సీరియస్‌గా. వర్షం పడుతూనే ఉంది.

**FREE !** ముత్యాల సరాలు ఉచితం!

# నిత్యమైనవి

పాత సంవత్సరం గతిస్తుంది. నూతన సంవత్సరం వచ్చేస్తుంది. గడిచిపోయే కాలంతో పాటు మార్పు అనేది మానవ సమాజంలో కన్పిస్తూ వుంది. శరీరములో మార్పు, రూపు రేఖలలో మార్పు, ధరించే దుస్తుల్లో మార్పు మానవ వైఖరిలో మార్పు. ఈ మార్పును అనుక్షణము మనము చూస్తూనే వున్నాము. బలాఢ్యులు బలహీనులయ్యారు. పతితులు పవిత్రులుగా మారిపోయారు. లక్షాధికారులు భిక్షమెత్తేరు, భిక్షమెత్తిన వారు లక్షాధికారులయ్యారు. మిత్రులు శత్రువులయ్యారు. శత్రువులు మిత్రులయ్యారు. ఈనాడు సంతృప్తి, ఆనందము కలిగించినవి మరునాడు అసంతృప్తి, అసహ్యం కలిగించినవి. నిత్యము మారుతున్న ఈ ప్రపంచములో మార్పు చెందని వారు ఎవరు?

ఇటలీ దేశములో మిలానో అనే పట్టణముంది. అక్కడ వుండే ఒక పెద్ద దేవాలయమునకు మూడు పెద్ద గుమ్మములు ఉన్నాయి. ఆ గుమ్మపు కమానుల మీద మూడు వాక్యములు వ్రాయబడియున్నవి. మొదటి దాని మీద ఒక పెద్ద గులాబి గుచ్ఛం చెక్కించారు. దాని క్రింద "All that pleases is but for the moment". అని వ్రాయబడి యున్నది. అంటే ఈనాడు అందములో కళకళలాడినవి రేపు రంగులు మారి, రేకులూడి కాంతి విహీనమై నశించక తప్పదు. రెండవ కమాను మీద ఒక శిలువ చెక్కబడి దాని క్రింద ఈ మాటలు వ్రాయబడి ఉన్నాయి. "All that troubles is but for the moment". విషాదాలు,కన్నీళ్ళు,కష్టాలుకలకాలం ఉండవు. సాయంకాలం ఏడ్పు వచ్చి రాత్రి ఉండినను ఉదయమున సంతోషము కలుగును. మబ్బుల చాటున దాగిన సూర్యుడు వెలుపలికి వచ్చి తన వెలుగివ్వక మానడు. వేకువ చుక్క ఉదయించగానే రాత్రి అనుభవించిన శ్రమలు, బాధలు మర్చిపోతాము. మూడవ గుమ్మం మీద ఈ మాటలు వ్రాయబడి ఉన్నవి. "That only is important which is eternal". నిత్యమూ నిలిచే వారి కొరకే ఈజీవితములో ప్రాకులాడాలని నిత్యత్వమును దృష్టిలో ఉంచుకొని ఈ మాటలను శిల్పకారుడు చెక్కాడు. దేవుడు తప్ప మనతో నిత్యత్వములో నిలిచేవారు మరెవ్వరూ లేరు. నిత్యమూ మారుచున్న ఈ ప్రపంచములో మార్పు చెందని వాడు దేవుడొక్కడే. ఆనాడు, ఈనాడు తనభక్తుల ప్రార్థనలు విని వారిని రక్షిస్తున్నాడు. ఇకముందు కూడ రక్షించ గలిగిన సమర్థుడు. అటువంటి దేవుని యందు విశ్వాసము, నిరీక్షణ వుంచి ఆ ప్రభువు ఈ నూతన సంవత్సరములో మనమ్మను సరియైన మార్గములో నడిపించగలడనే నమ్మకంతో ముందుకు సాగిపోదాం. భవిష్యత్తులో జరుగబోయే వాటిని గూర్చి కలత చెందక ఆ భవిష్యత్తును అదుపులో పెట్ట గలిగిన దేవునిగూర్చి తెలుసుకొని మన సమస్యలను ఆయన చేతికి అప్పగిస్తాను. దేవుడు మార్పులేని వాడు. నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా నున్నవాడు. తన యందు భయ భక్తులు కలిగిన వారిని విడువక కాపాడేవాడు. సర్వసృష్టిని సృష్టించిన వాడు. సర్వకాలములు జరిగే సంగతులను గూర్చి తెలిసిన వాడు. తన్ను ప్రేమించే వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరిగించేవాడు. అట్టి సర్వశక్తి గల దేవుని యందు విశ్వాసముంచి ఈ నూతన సంవత్సరమును ఎదుర్కొందాము.

-శ్రీమతి చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం! ఉచితం!!

దైవస్వరూపుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర, మానవాళికి అందచేసిన కమనీయ బోధలు తెలియ జేసే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా మాకు వెంటనే వ్రాయండి. పోస్టు ఖర్చులు మేమే భరించి ఉచితంగా మీకు పుస్తకం పంపుతాము.

ఫార్ కార్నర్స్,
పోస్టు బాక్సు నెం. 35,
ఖైరతాబాద్,
హైదరాబాద్-4.

FAR CORNERS.

GOSPEL MESSAGE INSERTED BY FAR CORNERS.

రామ్మూర్తికి ఏమీ అర్థం కాలేదు.
ఎస్సంటాడో. . నో అంటాడో!?
ఏం చేస్తాడో . . . ఏమంటాడో ? !
మాటాడడేం. . మంతాడడేం?!
నోరు విప్పడేం.. మవుత్ విప్పడేం!?
విప్పాడు విప్పాడు. సీసామూత!
పోశాడు పోశాడు గ్లాసులో !

"సెలవు దేనికి, మై డియర్ లాంబ్?" అంటూ గ్లాసులోని మందు నోట్లో పోసుకున్నాడు దొర.

"సార్ ! నా భార్యకు సీరియస్‌గా ఉందని మా అత్తవారి ఇంటి నుంచి టెలిగ్రాం వచ్చిందండి. ."

"ఐ సీ!"

"అందుచేత ఒక వారం రోజులు సెలవు పెట్టాను, సార్. . ."

"అలాగా? పాపం! . ."

"తమరు దయచేసి సెలవు శాంక్షను చేస్తే ఇప్పుడు ఏడు గంటల మెయిల్లో వెళతా, సార్. ."

"వెళతావా?"

"వెళతా, సార్! దయచేసి సెలవు ఇప్పించాలి తమరు."

"నీ సర్వీ సెంత? "

ప్రమోషను ఇవ్వటం కోసం అడుగుతున్నాడనుకొని రామ్మూర్తి సంబరపడిపోయి, లేచి "పదిహేనేళ్ళండి—" అన్నాడు.

"నీ కేమయినా బుద్ధి, జ్ఞానం ఉన్నాయా?" అని గట్టిగా అరిచాడు దొర.

"ఏం, సార్?"

"రేపు లేదు—ఎల్లుండి, మీదినుంచి దిగుతున్నారే ఆఫీసు ఇన్‌స్పెక్షనుకి! నువ్వు వారం రోజులు సెలవు పెట్టి చెక్కేద్దామని ప్లాను వేశావ్! ఇది బుద్ధి ఉన్నవాడు చేసే పనేనా?" గుడ్లురిమాడు దొర.

"తెలుసు, సార్! నా సీట్లో ఏ పనీ లేదు, సార్! నేను మినిస్టరు వితౌట్ పోర్టు ఫోలియోనండి. స్పేరు వీల్‌లా ఉన్నానండి. ."

"పటప్. . ఆఫీసులో గుమాస్తావా, కావా?" బల్ల గుద్దాడు దొర.

"గుమాస్తానేనండి. . కాని, నా సీట్లో వర్కంతా తీసేసి ఆ టార్జాన్ గుమాస్తాకు తమరే ఇప్పించేశారండి. నిజానికి నాకు ఏం పని లేదు, సార్. ." రామ్మూర్తి గొంతు తడి ఆరి పోయింది.

"ఆలా అయితే నీ సెలవు శాంక్షను చెయ్యను. నీ దిక్కున్న వాడితో చెప్పుకో. పో. ."

"సార్! తమరు అలా ఆగ్రహిస్తే ఎలా, సార్! నాకు తమరు తప్ప ఇంకెవ రున్నారు దిక్కు, సార్! మేము మీ పిల్లల్లాంటి వాళ్ళం. మేము ఏమయినా తప్పులు చేస్తే తమరు కోప్పడాలి. దారిలో పెట్టాలి. ఉత్తపుణ్యానికి ఆగ్రహిస్తే ఎలా, సార్ ?"

"అలాగా?! నాటకాలు వేస్తావుటగా?"

"అవును, సార్!"

"ఫస్టు ప్రైజు కొట్టావుటగా?"

"అవును, సార్! ఒకటి కాదు—చాలా, సార్!"

"నా మాట విని ఈ ఉద్యోగం మానేసి, నాటక రంగంలోకి దూకేయ్. నీ నటనా చాతుర్యం అక్కడ

చూసి మహా నటుడివి అయిపో. నా దగ్గర మాత్రం నీ నాటకాలు సాగవు ... నల్లిని నలిపినట్టు నలిపేస్తా.. అంతా నటన ... నటన."

"అదేం, సార్! అలా అంటారు? ఇందులో నటన ఏముందండి! నా భార్యకు సీరియస్‌గా ఉందని సెలవు పెట్టానండి. ఆ టెలిగ్రాం చూడండి, సార్! ఆమె కేరీయింగ్ అండి ... ఇప్పుడు మా అత్తవారి ఇంట ఉందండి. అత్తవారు కోయంబత్తూరుకు ముప్పయి


ఆడగాలా?! వ్హాట్ నాన్‌సెన్స్! చా ... చా ... ఫో .. ఫో ... భో ... భో ... భౌ ...భౌ..." అంటూ కుర్చీలోంచి అరవసాగాడు లచ్చన్న దొర.

రామ్మూర్తి మాటాడకుండా బయటికి వచ్చేశాడు.

దొర కోపంగా కాలింగ్ బెల్ నొక్కాడు.

టోపీ, దాడీ సర్దుకొని అలీఖాన్ తూటాలా వచ్చి పడాడు.

"మానేజర్ని బులావ్. జావ్ ... జల్దీ!" అని



మైళ్ళ దూరంలో ఉన్నారు, సార్! చాలా చాలా దూరం, సార్! రైలుమీద, బస్సు మీద, బండి మీద వెళ్ళాలి, సార్! అందుచేత కనీసం వారం రోజు లయినా సెలవు కావాలి, సార్! ... ఆమెకు సీరియస్‌గా ఉంది కాబట్టి ఆలస్యం చేయడానికి అవకాశం లేదు, సార్! నేను అనవసరంగా సెలవు పెట్టే రకాన్ని కాదు, సార్! సెలవుల్లో కూడా పనిచేసే రకాన్ని, సార్! ఏ సీట్లో ఎరియర్సు ఉన్నా నన్నే తోసేస్తారు, సార్! నా గురించి ఎవర్నయినా అడగండి, సార్! ఈ గోడల్ని అడగండి, సార్! ఈ తలుపుల్ని అడగండి, సార్! తమరు వచ్చి ఒక్క నెలే అయింది. తమకు ఆఫీసు మంచి చెడ్డలు ఇంకా అర్థం కాలేదు, సార్! మానేజరుగార్ని అడగండి, సార్! నా గురించి" అంటూ ఆయాస పడిపోతున్నాడు రామ్మూర్తి.

"నువ్వు అడగమన్న ప్రతి అడ్డ గాడిదను నేను

అరిచాడు దొర.

"జీ, హుజూర్!"

"జారే, పీనుగా!"

అలీఖాను పరుగెత్తాడు "అల్లా" అంటూ మానేజరు గదిలోకి — విషయం చెప్పాడు.

మానేజరు హయగ్రీవం పీత నడక నడుస్తూ వచ్చాడు.

అతడు స్వాతంత్ర్య యోధుణ్ణి అంటాడు. కాదంటాడు టార్జాన్ గుమాస్తా.

స్వచ్ఛమయిన ఖద్దరు పంట్లాం, ఖద్దరు కోటు ధరించాడు.




నుదుటిపై నూట పదకొండు అరి భయంకరంగా ఉంది.

కళ్ళద్దాలు భూతద్దాల్లా ఉన్నాయి.

మూతిమీద గుబురు మీసాలు—నిమ్మకాయల్ని నిలబెట్టమంటున్నాయి.

లాంగ్ కోటు జేబుల్లో ఒకదానిలో హోమియో మందు సీసాలు, రెండో దానిలో మిటాయి ఉండలు, పాకం జీళ్ళు—చాలానే ఉన్నాయి.

"సార్‌ర్‌ర్‌ర్! పిలిచారుట...ట...ట" అంటూ దొర గదిలో కుర్చీలో కూర్చున్నాడు మానేజరు.

"ఎస్... ఎస్... మీ సర్వీసెంత?" దొర ప్రశ్న.

"ఏమి టీ ప్రశ్న, సార్ ర్...ర్...ర్?" మానేజరు నవ్వు ప్లస్ ఏడుపు.

"ఏం అడగకూడదా?" అంటూ సిగరెట్టు చేత రెట్టవేయించాడు దొర.

"అయ్యో సార్ ....ర్...ర్... అడగవచ్చు. నా సర్వీసు ముప్ఫయి అయిదు సంవత్సరములు" అంటూ బట్టతల ఒక సారి తడుముకున్నాడు.

"మీ వయస్సు ..." దొర రెండవ ప్రశ్న.

'పిడి కేదో పిచ్చి ఎత్తింది' అనుకొని, "ఏభై రెండు" అన్నాడు.

"అట్టర్ లై ... మీకు సెవెంటీకి అంటే డెబ్బయికి తక్కువ ఉండవు. ఉండవు ... ఉండవు" అంటూ అతి బీభత్సంగా నవ్వాడు.

"నా సర్వీసు రిజిస్టరు చూడండి, సార్...ర్...ర్!" మానేజరు సీరియస్‌గా అన్నాడు ఏమీ చేయలేక.

"ఆల్‌రైట్ ... ఏమిటి ఆ రామ్మూర్తిగాడికి సెలవు రికమెండు చేశారా?" కఠోరంగా అడిగాడు.

"కడుపుతో ఉన్న వాడి భార్యకు సీరియస్‌గా ఉందని టెలిగ్రాం వస్తే సెలవు రికమెండ్ చేశాను."

"మరి, ఆఫీసు ఇనస్పెక్షనో? ఇనస్పెక్షను ముందెట్టుకుని ఎవరయినా సెలవ్ రికమెండు చేస్తారా? మీ రంతా విచిత్రంగా ఉన్నారే?"

"భార్యకు సీరియస్‌గా ఉంటే వెళ్ళ నివ్వనంటే ఎల్లా, సార్. . .ర్. . .ర్. . .?"

"అదంతా బ్లఫ్. ఐ కాంట్ బిలీవ్. . ."

"టెలిగ్రాంకూడా బ్లఫ్ అంటారా?"

"ఎస్. టెలిగ్రాములు, టెలిఫోన్లు తెప్పించడం ఎంత సేపండి! మీరు ఉత్త పిచ్చి మానేజరుగారు! వీడు ఉత్త రోగ్. వాణ్ణి క్రష్ చేసేయాలి కాని, ఎంకరేజి చేయకూడదు. నేను వాడికి సెలవు ఇవ్వను. ఇవ్వను. ఇవ్వను."

"సార్ ర్‌ర్! అలా అనడం అధర్మం. భార్య ప్రమాద పరిస్థితులలో ఎక్కడో కోయంబత్తూరు అవతల ఉంది. చూడడానికి వెళతానంటే సెలవు ఇవ్వననటం పైశాచికత్వం క్రింద లెక్కండి. ఎంత ఉన్నత పదవుల్లో ఉన్నా, మనం మనుష్యులం అన్న విషయం మరవరాదండీ. కాస్త దయా దాక్షిణ్యాలు చూపండి, సార్. ర్. ర్!"

"వీడి పట్ల దయా దాక్షిణ్యాలు! నేను ఇక్కడ జాయిను అయ్యే ముందు వాడు పడిన బాధ అంతా తెలిసింది. నా ముందువాడు దేవుట్ట. నేను మొండుగాణ్ణట. ముండల ముఠాకోరునట. ఆడపిల్లలంటే పడి చస్తానట. మానాలు చెరిచేస్తానట. ఈ విధంగా నాపై ఎంతో దుష్ప్రచారం చేశాడు వీడు. లచ్చన్న దొర అంటే దేశం ఈ చివరి నుంచి ఆ చివరి వరకు ప్రజ పడి చస్తారు. నా పేరు ప్రతిష్ఠలు ఈ ఉడత వెధవకు తెలుసా అంటా. . ." అంటూ అతి ఉగ్రుడై ఒక గ్లాసుడు మందు సీసాలోంచి పోసుకుని తాగేసి, గుండె రాసుకున్నాడు.

"తమర్. ర్. ర్. విన్నదంతా ఉత్త అబద్ధం సార్. ర్. ర్! ఈ దుష్ప్రచారం రామ్మూర్తి చేశాడంటే నమ్మశక్యం కాదు. ఆ టార్జాన్ గుమాస్తాకు ఈ రామ్మూర్తంటే ఇష్టం లేదండి. వాడే లేనిపోని వన్నీ కల్పించి తమకు చెప్పి ఉంటాడు. రామ్మూర్తి ఉత్తముడండి. మంచి వర్కరండి."

"నేను నమ్మను. ఆ టార్జాన్ తప్ప మిగతా వాళ్ళంతా ఉత్త చచ్చు దద్దమ్మలే. వాడు మంచి తెలివయిన వాడు. సమర్థుడు. వాడే లేకపోతే ఈ వెధవ ఆఫీసులో నేను చచ్చి ఉండేవాణ్ణి."

"సార్. ర్. ర్! ఆ టార్జానే కొంప లంటించే రకమండి. తమర్. ర్. ర్. ర్! వాణ్ణి దగ్గిరికి చేర్చకండి. ఈ రామ్మూర్తి సెలవు దయచేసి శాంక్షను చేయండి" అని మానేజరు ప్రాధేయ పడ్డాడు.

లచ్చన్న దొర సిగరెట్టు తాగుతూ ఒక్క క్షణం ఆలోచించి, "మీరు రికమెండు చేస్తున్నారు కాబట్టి ఈ దఫాకు సెలవు శాంక్షను చేస్తున్నా. . . పొమ్మనండి" అన్నాడు.

'బ్రతుకుజీవుడా!' అనుకుని మిఠాయి ఉండ కోసం కోసం జేబులో చెయ్యి పెట్టాడు.

రామ్మూర్తి వచ్చాడు, హఠాత్తుగా లోనికి.

మానేజరు చెయ్యి బయటికి తీసేసి, "కూర్చో" అన్నాడు.

"సార్! దొరగారు చాలా మాట లన్నారే" అన్నాడు రామ్మూర్తి.

"ఆ. అవేం పట్టించుకోకోయ్."

"అలా అనకండి, సార్! వా రన్న మాటలు, మీ రన్న మాటలు—అన్నీ నా చెవిని పడుతూనే ఉన్నాయి-సార్! నే నంత నీచుణ్ణా, సార్?" అన్నాడు గద్గద కంఠంతో.

"ఛ! ఏమిటోయ్ ఆ కన్నీరు. నీ సెలవు శాంక్షను అయింది. మరేం బాధ పడకు." అనునయించాడు మానేజరు.

"బాధ పడకంటే ఎలా మానేయడం, సార్! నా మనస్సు, హృదయం ఇంకా చచ్చి పోలేదండి. కష్టపడి పని చేస్తున్నాను. తోచిన సహాయం అందరికీ చేస్తున్నాను. ఎవడి సొమ్మూ ఆశించ లేదు. నీతి, నిజాయితీలతో జీవిస్తున్నా. నా సీటు వర్కంతా ఆ టార్జాన్‌కు ట్రాన్స్‌ఫరు చేసినా నేను కిమ్మన లేదు. నేను దొరగార్ని పల్లెత్తు మాట ఎప్పుడయినా అన్నానా, సార్! చెప్పండి, సార్!" అంటూ అతి ఉద్రేకంతో మాట్లాడసాగాడు రామ్మూర్తి.

"ఎప్పుడూ, ఎవర్నీ నువ్వు ఏమీ అనలేదు. నువ్వు చాలా సిన్సియర్ వర్కర్వి. బహు ఉత్తముడివయ్యా, రామ్మూర్తీ! ఉద్రేకం పొందకు. సెలవు ఇచ్చాడు—వెళ్ళు."

"నో, సర్! ఇన్ని తిట్లు తిట్టాక ఇచ్చిన ఆ సెలవు నాకు ఉపయోగించుకోవాలని లేదు, సార్! నేను సెలవులో వెళ్ళను. వస్తా" అని లేచాడు.

మానేజరు అతన్ని ఆపి, "నాయనా, రామ్మూర్తీ! నీ భార్య చాలా ప్రమాదావస్థలో ఉంది. ఎవరేమన్నా నువ్వు ఆలస్యం చేయక వెంటనే వెళ్ళి ఆమెను చూడడం నీ ప్రధాన కర్తవ్యం. నేను నీ తండ్రి లాంటి వాణ్ణి. నా మాట విని వెంటనే బయల్దేరు" అంటూ చల్లటి తీయటి మాటలతో అతన్ని స్తిమితపరిచాడు. రామ్మూర్తి అతనికి నమస్కరించి బయలుదేరాడు.

• • • •

ఇన్‌స్పెక్షను అయిపోయింది.

రామ్మూర్తి సెలవుకూడా అయిపోయింది.

అయిపోయినా ఇంకా రాలేదే? ఇంకా రాలేదే?

ఒకటి, రెండు, మూడు...ఏడు—దొరగారు బహు జాగ్రత్తగా రోజులు లెక్కిస్తున్నారు. టార్జాను

దొరగారికి మరపు రాకుండా జ్ఞాపకం చేస్తున్నాడు.

వారం దాటినా జాయిను కాలేదే రామ్మూర్తిగాడు.

"పాతేస్తాను వెధవని. పిలువు ఆ మానేజర్ని." దొర అరిచాడు.

మేరునగధీరుడయిన మానేజరు కుంటుతూ వచ్చాడు దొర దగ్గిరికి, కోటు జేబుకు పట్టిన ఎర్రచీమల్ని దులుపుకుంటూ.

"మీ శిష్యరత్నం ఏడీ? సెలవు అయిపోయి వారం అయింది—తెలుసా?" దొర అడిగాడు.

"తెలుసు, సార్. ర్. ర్!"

"అందుకేసెలవియ్యను మొర్రో అంటే విన్నారా? వినలేదు. ఎందుచేత రాలేదు?"

"ఎందుచేతో. ఎందుచేతో. ఏమీ అర్థం కాలేదు. ఏమీ బోధ పడలేదు." నెత్తి కొట్టుకున్నాడు మానేజరు.

"బోధ పడదు. గోడ పడదు. వెధవని రంప చోడవరం ట్రాన్స్‌ఫరు చేస్తున్నా. ఒకటవ రక మయిన ఏజెన్సీ. రోగం కుదురుతుంది. ఆర్డర్లు వ్రాసి పట్రండి. క్విక్!"

తప్పుతుందా? తప్పదు. తప్పదు.

ఆర్డర్లు సంతకాలు అయిపోయాయి.

రామ్మూర్తి రాగానే ఆర్డరు చూసి ఠారున చస్తాడని దొర—టార్జానుతో కలిసి మహదానందం పొందాడు.

ఆఫీసంతా చాలా ఆక్రోశించారు.

మీనా, అనూరాధలు మరీ మరీ దుఃఖించారు.

మరొక వారంకూడా గిర్రున తిరిగిపోయింది.

రామ్మూర్తి రాలేదు. జాయిను కాలేదు.

"సార్! రామ్మూర్తి, పాపం! ఇంకా రాలేదు, సార్!" టార్జాన్ నాగస్వరం ఊదాడు.

"ఇంకా రాలేదా? ఎంత పొగరురా ఈ వెధవకు!" అని బెల్ కొట్టాడు.

అల్లీఖాను సలామాలేకుం చేయగానే—"మానేజర్ని బులావ్. . ." అన్నాడు.

ఆ పిలుపు అందుకుని కోటు మీది ఎర్ర చీమల్ని రుమాలుతో దులుపుకుని, నోట్లో ఉన్న పాకంజీడిని పటపట కొరికేసి, నమిలి మింగేశాడు. మంచినీళ్ళు తాగి దొర దగ్గిరికి వెళ్ళాడు చాలా తాపీగా.

"మిస్టర్ మానేజర్!"

"సార్. ర్. ర్. ర్!"

"రామ్మూర్తి ఏడీ?" అని పళ్ళు పటపట కొరికాడు దొర.

"రాలేదండి. . ...."

"రాడా?"

"ఎందుకు రాడండి. భార్యకు ఇంకా సీరియస్‌గా ఉందేమో, సార్. ర్. ర్. ర్ !"

"ఇఫ్ సో, సెలవు పొడిగిస్తూ కాగితం రాలేదేం? ఏం మాటాడరు?"

"నేనేం మాట్లాడగలనండి. రూలు ప్రకారం కాగితం పంపాలి. పోస్టల్లో ఒక్కొక్క సారి మిస్సు కొడుతున్నాయండి కవర్లు. మనం తొందరపడితే ఎల్లా?"

"అలాగా పాపం! ఈ రోగ్‌ని సస్పెన్షన్‌లో పెడుతున్నా. అంటిల్ ఫర్దర్ ఆర్డర్సు..." అన్నాడు మండిపోతూ దొర.



ఇన్‌స్పెక్టరు యూనిఫారమ్‌లో వుండగా డ్రింక్ ముట్టుకోరు!

మానేజరు ఊర్ధ్వపుండ్రం క్రిందికి, మీదికి ఎగిరింది. ఏదో గొణిగాడు. మనిషిని మార్చాలి కాని, పరిమార్చకూడ దంటున్నాడు.

"నథింగ్ డూయింగ్ ... పట్రండి ఆర్డరు తొందరగా."

పరమేశ్వరా! ఏమి టీ విపరీతం?!

ఏడుకొండలవాడా! ఏమిటీ విడ్డూరం?

టార్జాన్ అతి ఉత్సాహంతో తెచ్చాడు ఆర్డర్లు ... లచ్చన్న దొర చకచకా సంతకాలు చేసేశాడు.

ఒక గ్లాసు మందు పుచ్చుకుని గుండెలు రాసు కొన్నాడు.

రామ్మూర్తి సస్పెన్షన్ అయ్యాడనేసరికి ఆఫీసులో మళ్ళా కలవరం బయలుదేరింది. అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

"అక్రమం, అన్యాయం, అధర్మం డవున్, డవున్! జులుం, డవున్ డవున్ జులుం" అని అందరూ ఏకగ్రీవంగా అరిచారు.

టార్జాన్‌కు బ్లడ్ ప్రజరు వచ్చేసింది.

"సార్! ఆఫీసులో విప్లవం బయలుదేరింది" అన్నాడు దొరతో ఖరహరప్రియ రాగంలో.

"దేనికి?"

"రామ్మూర్తిని సస్పెండ్ చేశారని ... డవున్ డవున్‌అంటూ నినాదాలు చేస్తున్నారు,సార్,అందరూ!"

"ఐ సీ ... అలా అరుస్తున్న వెధవల పేర్లు ఒక లిస్టు ఇయ్యి నాకు ..." అన్నాడు కళ్ళుమూసుకుని దొర.

"హమ్మ బాబోయ్! వాళ్ళు నా పీక పిసికేస్తారు, సార్! రక్షించాలి ... వచ్చేనెలలో మా అమ్మాయి పెళ్ళండి" అంటూ రెండు చేతులూ జోడించి నిలబడ్డాడు.

"సరే. అనవసరంగా గోలచేస్తే తోకలు తెగ్గొట్టేస్తానని చెప్పిరా. నేనేం భయపడే రకం కాదు. వెళ్ళు."

"అలా చెప్పినా ప్రాణాలు తీసేస్తారు, సార్! నన్నిలా బ్రతక నీయండి, సార్" అని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు టార్జాన్.

దొర చాలా కరుణార్ద్ర హృదయుడు కావటం చేత "ముందు ఫో అవతలకు!" అని తగిలేశాడు తన్నకుండా.

ఆరడుగుల టార్జాన్ అడుగున్నర అయిపోయాడు ఆ సన్మానంతో....

ఏడుస్తూ టార్జాన్ అలా వెళ్ళగానే టపా వచ్చింది. అందులో ఒక స్త్రీ వ్రాసిన ఇన్‌లాండ్ కవర్ ఉంది. అది అతి ఉత్సాహంతో చింపి, చదివి, చాలా సంతోషించాడు దొర.

మానేజర్ని రమ్మన్నాడు.

తన ఖర్మకు తిట్టుకుంటూ మానేజరు వచ్చాడు. ఈ వేళ మందు ఎక్కువ అయిందనుకున్నాడు.

ఇన్‌లాండ్ ఉత్తరం అతనికి అందిస్తూ, "మానేజర్ సాబ్! ఎంత అందంగా ఉందో చూడండి ఆ దస్తూరీ. ముద్దొస్తూంది" అన్నాడు ముసిముసి నవ్వు నవ్వుతూ.

మానేజరు ఆ ఉత్తరం అందుకొని చదివి నీరుకారి పోయాడు. అతని గుండె ఒక క్షణం ఆగిపోయింది.

"ఇదిరామ్మూర్తి అత్తగారురాసినది,సార్...ర్...ర్! పాపం! రామ్మూర్తి వెళ్ళేసరికే అతని భార్య చనిపోయిందట ... అక్కడ ఒక్క క్షణం కూడా ఉండలేక పోయాట్ట. వెంటనే బయలుదేరాడుట డ్యూటీలో జాయిను కావటానికి. అతను ప్రయాణం చేస్తున్న బస్సును లారీ ఢీకొన్నదట. ఆ ప్రమాదంలో రామ్మూర్తి చనిపోయాట్ట. ఆ మరణ వార్త సకాలంలో తెలియజేయలేక పోయినందుకు విచారిస్తూ, జరిగిన జాప్యానికి క్షమించమని కోరుతూంది పాపం ఆవిడ. ఎంతఘోరమయిన వార్త. సార్...ర్. ఆఫీసు స్టాఫ్‌కు చెప్పాలి" అంటూ లేచాడు కన్నీరు కారుతూండగా మానేజరు.

లచ్చన్న దొర ఆ చివరి మాట చెవిని పడగానే సీసా తీసుకొని మానేజర్ని ఒక పక్కకు నెట్టేసి, అర్జెంటుగా జీపు స్టార్టుచేసి కనబడకుండా ఉడాయించాడు, అందరినీ చావమంటూ !!! *